
లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

తులం బంగారం ఏమైంది?

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

బాలానగర్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఇస్తామని చెప్పిన తులం బంగారం ఏమైందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బాలానగర్ మండల కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం పేదింటి ఆడ పడుచులకు ఎంతో ఆసరాగా నిలిచిందని అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, కార్పొరేటర్లు నర్సింహ యాదవ్, రవీందర్‌రెడ్డి, మహేశ్వరి, శ్రీహరి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

ఆడబిడ్డల వివాహాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ అన్నారు. మంగళవారం బాలానగర్‌లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యుగంధర్‌రెడ్డి, లక్ష్మయ్య, పుష్పారెడ్డి, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం చేసిన యువకుడి అరెస్ట్

● నిందితుడిపై పలు పీఎస్‌లలో 23 కేసులు


నిందితుడు షేక్ పర్వేజ్

అల్లాపూర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గతంలో పలు దొంగతనం కేసుల్లో నిందితుడిగా ఉండి దొంగతనాలకు పాల్పడుతున్న యువకుడిని అల్లాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లాపూర్ డివిజన్ శివబస్తీకి చెందిన మల్లేష్ యాదవ్ తమ ఇంట్లోని వినాయకుడిని ఆదివారం నిమజ్జనం చేసి వచ్చే సరికి ఇంటి తాళం పగలగొట్టి ఉంది. బీరువా తెరిచి ఉంది. అందులో బంగారం, వెండి ఆభరణాలతో పాటు నగదు కనిపించలేదు. వెంటనే మల్లేశ్‌యాదవ్ అల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న వెంటనే బాలానగర్ జోన్ డీసీపీ సురేశ్‌కుమార్, ఏసీపీ రవికిరణ్‌రెడ్డి రంగంలోకి దిగారు. ఇంట్లో దొంగ వేలి ముద్రలు సేకరించారు. బోరబండకు చెందిన పాత నేరస్థుడు షేక్ పర్వేజ్ అలియాస్ మెమరీ(22) పనేనని నిర్ధారించుకున్న పోలీసులు తక్కువ సమయంలోనే అతణ్ణి అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో చేసిన నేరం ఒప్పుకున్నాడు. పర్వేజ్ వద్ద నుంచి రూ.15లక్షల విలువ గల 19 తులాల బంగారం, రూ.25వేల వెండి ఆభరణాలు, రూ.29వేల నగదు, రెండు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నట్టు సీఐ వెంకటరెడ్డి తెలిపారు. నిందితుడు పర్వేజ్‌పై గతంలో అల్లాపూర్, సనత్‌నగర్, మాదాపూర్, బేగంపేట, ఎస్ఆర్‌నగర్‌తో పాటు పలు పీఎస్‌లలో 23 దొంగతనం కేసులు ఉన్నాయని సీఐ వెంకట్‌రెడ్డి చెప్పారు. తక్కువ సమయంలోనే కేసును ఛేదించి దొంగను పట్టుకున్నందుకు అల్లాపూర్ పోలీసులు, ఎస్‌ఓటీ వారిని ఉన్నతాధికారులు అభినందించారు.


కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువులో వినాయకుడిని నిమజ్జనం చేసేందుకు బైకుపై వెళ్తున్న మహిళ


అంబేడ్కర్‌నగర్‌లో సనత్‌నగర్ ఎస్ఐ గిరీష్ కుమార్‌ను సన్మానించిన మండపం నిర్వాహకులు

పార్వతీ పుత్రా.. ప్రణామం

కూకట్‌పల్లి జోన్ బృందం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజవర్గంలోని కూకట్‌పల్లి, కేపీహెచ్‌పీ, మూసాపేట, అల్లాపూర్, బాలానగర్, ఫతేనగర్, ఓల్డుబోయినపల్లిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మండపాల్లో పూజలు, అన్నదానాలు, లడ్డూ వేలం పాటలు, నిమజ్జన కార్యక్రమాలతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. మూసాపేటలోని స్నేహపురి కాలనీ, కబీర్‌నగర్, అవంతినగర్‌తోట, పాండురంగానగర్‌లలో మాజీ కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గణపతి పూజలో పాల్గొన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ జయశంకర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పూజలు నిర్వహించారు. కైత్లాపూర్ రాఘవేంద్రకాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు నర్సింహయాదవ్, రవీందర్‌రెడ్డి, రోజాదేవి, బీఆర్ఎస్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పద్మనాభ స్వామి ఆకారంలో వినాయకుడు

కేపీహెచ్‌బీలో పద్మనాభస్వామి ఆకారంలో ఉన్న గణపయ్య పడుకొని భక్తుల వైపు చూస్తున్నట్లు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాడు. త్రివేండ్రం వెళ్లలేని భక్తులు నేరుగా వినాయక మండపంలో పద్మనాభ స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవచ్చన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)


హైదర్‌నగర్‌లో గణపతి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


రామ్‌నరేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మండపం వద్ద పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్

వైఎస్సార్ సేవలు మరువలేనివి: నాయకులు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ సీఎం డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు మరువలేనివని ఆయన అభిమానులు, పార్టీల నాయకులు కొనియాడారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం కేపీహెచ్‌బీ రమ్యాగ్రౌండ్ వద్ద ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత కరెంట్ అందించిన ఘనత వైఎస్సార్‌కే దక్కిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ అభిమానులు, పార్టీ నాయకులు గాలిరెడ్డి, ఎస్‌వీఎస్ రెడ్డి, జీఎల్ ఎన్‌రెడ్డి, శేషురెడ్డి, నాగిరెడ్డి, సుబ్బారెడ్డి, తులసిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, రవి, శ్రీను తదితరలుఉ పాల్గొన్నారు.

ఫతేనగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రిగా ప్రజలకు అందించిన సేవలను వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.


కేపీహెచ్‌బీలో మాజీ సీఎం వైఎస్ఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, అభిమానులు

గణేష్ నిమజ్జనానికి పటిష్ఠ బందోబస్తు

● సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

కేపీహెచ్‌బీకాలనీ/హైదర్‌నగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వినాయక నిమజ్జనాల నేపథ్యంలో చెరువుల వద్ద పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. ఈ మేరకు మంగళవారం రాత్రి కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్, ప్రగతినగర్ అంబీర్ చెరువు బేబీ పాండ్ వద్ద ఏర్పాట్లను సీపీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులకు పలు సూచనలు చేశారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం పోలీసులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని సీపీ సూచించారు. ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు పోలీసులు ఇచ్చే మార్గదర్శకాలను పాటించి, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆయన అన్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని సీపీ అవినాష్ మహంతి సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ ఎస్‌హెచ్‌ఓలు కేవీ సుబ్బారావు, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తున్న సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

ఉపాధ్యాయురాలికి ఉద్యోగ విరమణ సన్మానం

హైదర్‌నగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిష్ టీచర్‌గా సేవలందిస్తున్న రమాదేవి ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ రమాదేవి, వరప్రసాద్‌రెడ్డి దంపతులను సత్కరించారు. ఎన్నో ఏళ్ల నుంచి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన టీచర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పోశెట్టిగౌడ్, గోపాల్, లింగం, రమేష్, సుధాకర్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

చందానగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ అపర్ణ హిల్ పార్క్‌లోని బౌవుల్‌వార్డు వేణుగోపాలశెట్టిస్వామి నివాసంలో మంగళవారం విశ్వనాథ్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. పలువురు అయ్యప్ప స్వాములు వచ్చి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు రామారావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



చందానగర్ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. వినాయకుడికి రెండు వైపులా శివపార్వతులు, తలపై నెమలి సింహాసనంపై సుబ్రహ్మణ్యస్వామి ఉండేలా తీర్చిదిద్దారు.

- చందానగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి)

నేడు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

గచ్చిబౌలి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్లలో బుధవారం రూ.4కోట్ల 10లక్షల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. కొండాపూర్ డివిజన్ రాఘవేంద్ర కాలనీ బి-బ్లాక్‌లో సీసీ రోడ్లు, రాజరాజేశ్వరి కాలనీ, ఓయు కాలనీలో సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. గోపన్‌పల్లి, డైమండ్‌హిల్స్, నానక్‌రాంగూడ, జీపీఆర్‌ఏ క్వార్టర్స్‌లో వరద నీటి కాల్వ, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, ఇంజనీరింగ్ అధికారులు, నాయకులు పాల్గొంటారని తెలిపారు.



వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

వైఎస్ఆర్‌కు నివాళి

హైదర్‌నగర్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): పేదల పెన్నిధి, అభివృద్ధి ప్రధాత, ఆరోగ్యశ్రీ సృష్టికర్త డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని తన కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ఆర్ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టుల నిర్మాణం చేసి ప్రతీ పేదవాడి గుండెలో ఇప్పటికీ బతికే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణగౌడ్, శివరాజ్‌గౌడ్, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, భాస్కర్, షౌకత్ అలీమున్నా, గోపాల్, లింగం, సుధాకర్, రమేష్, సత్తయ్య, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



చందానగర్‌లోని ఓ వినాయక మండపంలో పూజలు చేసిన ఎమ్మెల్యే గాంధీ



జవహర్‌నగర్ కాలనీలో వినాయకుడికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డి



రామ్‌నరేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మండపంలో మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్ పూజలు



ఆల్విన్‌కాలనీ డివిజన్ చక్రధారినగర్‌లో గణపతి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఘనంగా పూజలు.. ఉత్సాహంగా లడ్డూ వేలాలు

చందానగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వినాయకచవితి నవరాత్రి వేడుకల్లో భాగంగా మంగళవారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నాయకులు, యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. చందానగర్‌లోని వినాయక మండపంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కాలనీవాసులతో కలిసి పూజలు చేశారు. జవహర్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో చందానగర్ కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డి పూజలు చేశారు. సాయి మారుతి ఎన్‌క్లేవ్ సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉరిటి వెంకట్రావు పూజలు నిర్వహించారు.

ఆల్విన్‌కాలనీలో..

హైదర్‌నగర్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ జయశంకర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, నార్నె శ్రీనివాసరావు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ చక్రధారినగర్, కమలాప్రసన్ననగర్, జన్మభూమికాలనీలో వినాయక మండపాల వద్ద కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, వివేకానందనగర్‌లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు, ఆల్విన్‌కాలనీ ఎన్టీఆర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్, హైదర్‌నగర్ రామ్‌నరేష్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే భిక్షపతి పూజలు చేశారు.



కొత్తగూడలో వినాయకుడికి పూజలు చేసిన నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్



మసీద్‌బండలో గణపతి లడ్డూను రూ.7.50 లక్షలకు దక్కించుకున్న మారబోయిన అనిల్‌కుమార్‌యాదవ్



రాజేందర్‌రెడ్డినగర్ కాలనీలో వినాయకుడి లడ్డూను రూ.3లక్షలకు దక్కించుకున్న పట్లోళ్ల అరవింద్ రెడ్డి



వివేకానందనగర్ కనకదుర్గమ్మగుడి వద్ద గణపతి పూజల్లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు

జ్ఞాన సరస్వతి ఆలయంలో తిరునక్షత్ర పూజలు



విశేష అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

భెల్‌కాలనీ, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): విద్యాదేవిగా నిత్యపూజలందుకుంటున్న జ్ఞాన సరస్వతి అమ్మవారి తిరునక్షత్రం సందర్భంగా మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవాలయ ఉపాలయంలోని సరస్వతి అమ్మవారి ఆలయంలో మూల నక్షత్రం సందర్భంగా విశేష అభిషేకాలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం సామూహిక నామపారాయణం నిర్వహించారు.

సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



అర్చకులకు వెండి పూలమాలను అందజేస్తున్న రమావెంకటేశ్వరరావు

చందానగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): చందానగర్ పీజేఆర్ ఎన్‌క్లేవ్ అయ్యప్ప ఆలయ ప్రాంగణ ఆవరణలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యస్వామికి వెండితో తయారు చేసిన పూలమాలను రేచర్ల రమా వెంకటేశ్వరరావు ఆలయ ప్రధాన అర్చకుడు కమలాకర్‌శర్మకు అందజేశారు.



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

తులం బంగారం ఏమైంది?: ఎమ్మెల్యే కృష్ణారావు

బాలానగర్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఇస్తామని చెప్పిన తులం బంగారం ఏమైందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బాలానగర్ మండల కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ మూబారక్ పథకం పేదింటి ఆడపడుచులకు ఎంతో ఆసరాగా నిలిచిందని అన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్, కార్పొరేటర్లు నర్సింహ యాదవ్, రవీందర్‌రెడ్డి, మహేశ్వరి, శ్రీహరి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

ఆడబిడ్డల వివాహాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ అన్నారు. మంగళవారం బాలానగర్‌లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు.



పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

చందానగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ అపర్ణ హిల్ పార్క్‌లోని బౌవుల్‌వార్డు వేణుగోపాలశెట్టిస్వామి నివాసంలో మంగళవారం విశ్వనాథ్‌గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. పలువురు అయ్యప్ప స్వాములు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలపించిన అయ్యప్ప పాటలు అలరించాయి. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు ఉరిటి వెంకట్రావు, రామారావు, పాండురంగారెడ్డి, కేఎస్ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి ఉద్యోగ విరమణ సన్మానం

హైదర్‌నగర్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిష్ టీచర్‌గా సేవలందిస్తున్న రమాదేవి ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ రమాదేవి, వరప్రసాద్‌రెడ్డి దంపతులను సత్కరించారు. ఎన్నో ఏళ్ల నుంచి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించిన టీచర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పోశెట్టిగౌడ్, గోపాల్, లింగం, రమేష్, సుధాకర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



హైదర్‌నగర్‌లోని నందమూరినగర్‌లో ఏర్పాటు చేసిన మండపంలోని గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు

జైజై గణేశా.. జైకొడతా గణేశా!

కుత్బుల్లాపూర్ జోన్ బృందం (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. "జైజై గణేశా.. జై కొడతా గణేశా", "గణనాయకాయ- గణదైవతాయ- గణాదక్షాయా".. వంటి పాటలతో వినాయక మండపాల పరిసరాలు మార్మోగుతున్నాయి. గణనాథుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఉత్సవాల్లో 7వ రోజైన మంగళవారం పలు మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేసి, అనంతరం గణనాథుడి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు తరలించారు.



రంగారెడ్డినగర్ డివిజన్ నందానగర్‌లో వినాయక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్ తదితరులు



కుత్బుల్లాపూర్ డివిజన్‌లో పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు వెంకటేష్ దంపతులు



కొంపల్లిలోని శ్రీ గజానన హోమ్స్ వినాయక మండపంలో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



జగద్గిరిగుట్ట శివానగర్‌లో..బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్‌యాదవ్ తదితరులు



నిజాంపేట కార్పొరేషన్ 19వ కాలనీలో అన్నదానంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి



జీడిమెట్ల డివిజన్‌వెంకటేశ్వర కాలనీలోని మండపంలో...

చిన్న వర్షానికే రోడ్లు జలమయం

- రాకపోకలకు ప్రజల అవస్థలు
- వరద నాలాలను ఆక్రమించడం వల్లే సమస్య

దుండిగల్, సెప్టెంబర్ 2(ఆంధ్రజ్యోతి): చిన్నపాటి వర్షానికే రహదారులపై నీరు చేరి రాకపోకలకు జనం ఇబ్బందులు పడ్డారు. మంగళవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి దుండిగల్ మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు చేరింది. ముఖ్యంగా బహదూర్‌పల్లి చౌరస్తా నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రోడ్డు మధ్యలో వర్షపు నీరు భారీగా నిలిచిపోవడంతో వాహనదారులు నానా అవస్థలు పడ్డారు. వర్షపు నీరు వెళ్లేందుకు ఇక్కడ రోడ్డుపక్కన ఉండే వరద నీటి నాలాలను ఆక్రమించి కొందరు అపార్టుమెంట్లు నిర్మించారు. ఫలితంగా రోడ్డుపై నిలిచిన వర్షం నీరు ఎటూ వెళ్లలేని పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. దీంతో ఏ మాత్రం వర్షం వచ్చినా ప్రైమ్ మార్క్ అపార్టుమెంట్ ముందు మోకాలు లోతు నీరు నిలిచిపోతోంది. గతంలో ఈ పార్టు కింద నాలా ఉండేది .దానిని ఆక్రమించి అపార్టుమెంట్ నిర్మించడం వలన నీరు రోడ్డుపైనే నిలుస్తోంది. సంబంధిత అధికారులు ఇక్కడ వర్షం నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



రోడ్డుపై నిలిచిన వర్షం నీరు

తాగి డ్రైవింగ్ చేసిన వారికి జైలు, సామాజిక సేవ

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 2(ఆంధ్రజ్యోతి): అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడుపుతూ డ్రంకెన్ డ్రైవ్‌లో పోలీసులకు చిక్కిన ఒకరికి రెండు రోజులు జైలు శిక్ష, నలుగురికి సామాజిక సేవను కోర్టు విధించింది. హైదరాబాద్‌కు చెందిన దుర్గయ్యకు రెండు రోజులు జైలు శిక్షతో పాటు జరిమానా విధించిన న్యాయస్థానం.. మధురెడ్డి అనే వ్యక్తికి రెండు రోజులు, పింటూ యాదవ్, పారి నాయుడు, గంటా ఇసాక్‌లకు ఒక్కోరోజు సామాజిక సేవ చేయాలని ఆదేశించిందని సీఐ శంకరయ్య తెలిపారు. అలాగే, 18 మందికి రూ. 60 వేల జరిమానా విధించిందని సీఐ చెప్పారు.

వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళి

కుత్బుల్లాపూర్ జోన్ బృందం, సెప్టెంబర్ 2(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. షాపూర్‌నగర్ చౌరస్తాలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అలాగే, గాజులరామారం మహాదేవపురం చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యేలు కూన శ్రీశైలంగౌడ్, కాటసాని రామిరెడ్డి, భిక్షపతి యాదవ్, వైఎస్ ఆర్‌సీపీ ఎమ్మెల్సీ శివరామిరెడ్డి నివాళులర్పించారు.



మహాదేవపురం చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు

షార్ట్ సర్క్యూట్‌తో స్వల్ప అగ్నిప్రమాదం

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): షార్ట్ సర్క్యూట్ తో స్వల్ప అగ్నిప్రమాదం జరిగింది. జీడిమెట్ల డివిజన్ గ్రీన్‌ఫీల్డ్ కాలనీలోని బాబూరావు జీ ప్లస్ వన్ భవనంలో ప్యానెల్ బోర్డులో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో భవనంలో ఉన్నవారు బయటకు పరుగు తీశారు. స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు.



బాచుపల్లి జడ్పీ హైస్కూల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

బాచుపల్లి హైస్కూల్ భవన నిర్మాణానికి ఆటంకాలు లేకుండా చూడండి: కలెక్టర్

నిజాంపేట, సెప్టెంబర్ 2 (ఆంధ్రజ్యోతి): పాఠశాల నూతన భవన నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. ఎంపీ ఈటల రాజేందర్ విజ్ఞప్తి మేరకు కలెక్టర్ మంగళవారం బాచుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌ను తహసీల్దార్ పూల్‌సింగ్, డీఈఓ విజయ కుమారి, వాటర్‌వర్క్స్ ఏఈ సౌమ్య, హెడ్‌మాస్టర్ రామకృష్ణ, ఈఈ రాంకుమార్‌తో కలిసి సందర్శించారు. గత నెల 30న బాచుపల్లి స్కూల్‌ను సందర్శించిన ఎంపీ ఈటల స్కూల్ నూతన భవనం సమస్యను కలెక్టర్, వాటర్ వర్క్స్ ఎంపీ అశోక్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ నేపథ్యంలో మంగళవారం స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్ మనుచౌదరి స్థలం కేటాయించి, హద్దులు నిర్ణయించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. తక్షణమే భవన నిర్మాణం జరిగేలా చూడాలన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- రక్షించిన పోలీసులు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): భార్యతో గొడవ జరగడంతో ఇంటి నుంచి బయటకు వచ్చిన భర్త మద్యం తాగి, నిద్రమాత్రలు మింగి ఫాక్స్‌సాగర్ చెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించాడు. పోలీసులు అతడిని రక్షించి ఆసుపత్రికి తరలించారు. పేట్‌బషీరాబాద్ సీఐ విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరానికి చెందిన ప్రభాకరరావు (30) వలస వచ్చి జీడిమెట్లలో నివాసముంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. మంగళవారం భార్యతో గొడవపడి ప్రభాకరరావు ఇంటి నుంచి బయటకు వెళ్లి ఎంతకూ తిరిగి రాలేదు. దీంతో భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఫోన్ లోకేషన్ ఆధారంగా అతడు ఫాక్స్‌సాగర్ చెరువు కట్ట ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించి రక్షించారు. నిద్రమాత్ర మత్తులో ఉన్న అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. భార్యకు సమాచారమిచ్చారు.



ఎంఈఓ జెమినీ కుమారిని సన్మానిస్తున్న వెంకట్‌రాములు నాగమణి దంపతులు

సమాజంలో ఉపాధ్యాయుల స్థానం గొప్పది: ఎంఈఓ

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 2(ఆంధ్రజ్యోతి): సమాజంలో ఉపాధ్యాయుల స్థానం ఎంతో గొప్పదని కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారిణి (ఎంఈఓ) జెమినీకుమారి అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 12 ఏళ్లుగా పని చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు పటోళ్ల వెంకట్ రాములు ఉద్యోగ విరమణ, అభినందన సభ మంగళవారం పాఠశాల ఇన్‌చార్జ్, ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి అధ్యక్షతన గాంధీనగర్ రోడ్డులోని ఎల్ఎస్ ఫంక్షన్‌హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈఓతో పాటు జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు హాజరయ్యారు. జెమినీ కుమారి మాట్లాడుతూ, మూడు దశాబ్దాలు పాటు ఉమ్మడి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా వెంకట్ రాములు పని చేసి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారనిని కొనియాడారు. వెంకట్‌రాములు, నాగమణి దంపతులను ఉపాధ్యాయులు, యూనియన్ నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్‌టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్‌గౌడ్, యూటీఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జయసింహారెడ్డి, టీఎస్ఎస్‌టీయూ ఉపాధ్యక్షుడు విఠల్, ప్రైవేట్ పాఠశాలల వ్యవస్థాపకుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 2(ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపల్‌లోని సమస్యలను పరిష్కరించాలని బీజేపీ నాయకులు మంగళవారం కమిషనర్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో ఇళ్ల మధ్యలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం పేరుకుపోయిందని, గుంతల్లో మురుగు నీరు చేరి దోమలు పెరిగిపోయి ప్రజలు అనారోగ్యం భారిన పడుతున్నారని, శ్మశాసన వాటికలో సదుపాయాలు కల్పించాలని వినతి పత్రంలో కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో బీజేపీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు సతీష్‌సాగర్, మహిళా మోర్చా నాయకులు సరితారావు, ఓబీసీ ఉపాధ్యక్షుడు అశోక్,అంసెబ్లీ కో-కన్వీనర్ శివాజీ రాజు, కోశాధికారి మహేందర్ ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికుడి మృతి



.మృతి చెందిన బాపన్‌దాస్

దుండిగల్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సి పాలిటీ చర్చి గాగిల్లాపూర్‌లోని ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్ వెంచర్‌లో భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందాడు. దుండిగల్ పోలీసుల కథనం ప్రకారం.. బెంగాల్ రాష్ట్రం మంగ్దార్ వాసి బాపన్‌దాస్ (23)గత కొంత కాలంగా ప్రణీత్ కన్‌స్ట్రక్షన్‌లో భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఇతడికి అంతు చిక్కని వ్యాధి ఉంది. ప్రస్తుతం కీళ్ల సంబంధిత వ్యాధి పడుతున్న ఇతనికి వైద్యం చేయించుకొనేందుకు చేతిలో డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నాడు. ఎవ్వరూ పట్టించుకొనే వారు లేకపోవడంతో చివరకు ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. తోటి కార్మికు ల ఫిర్యాదు మేరకు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మార్టం కోసం తరలించారు.

మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలి : బీజేపీ

ఘటనా స్థలాన్ని మున్సిపల్ బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి, విఘ్నేశ్వర్, సీతారామ్‌రెడ్డి, వెంకటేశ్వరనాయక్ తదితరులు సందర్శించారు. మృతుడి కుటుంబానికి కన్‌స్ట్రక్షన్ కంపెనీ రూ. 30 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రణీత్ కన్‌స్ట్రక్షన్ యాజమాన్యం ప్రభుత్వం భూమిని, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను ఆక్రమించి విల్లాలు నిర్మిస్తోందని ఆరోపించారు. ఇక్కడ సుమారు 400 మంది కార్మికులు పని చేస్తున్నారని, వారికి కనీస వసతులు కల్పించలేదని, వారి ఆరోగ్య పర్యవేక్షణకు డాక్టర్‌ను కూడా నియమించలేదన్నారు. తీవ్ర అనారోగ్యంతో కార్మికుడు చనిపోతే గుట్టుచప్పుడు కాకుండా దహన సంస్కారాలు చేయడానికి కన్‌స్ట్రక్షన్ కంపెనీ సిద్ధం కాగా తామే పోలీసులకు సమాచారం ఇచ్చామని పీసరి కృష్ణారెడ్డి తెలిపారు.